

2

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ

## ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ప్రజాజ్యోతి
ఖమ్మం
సోమవారం 11-3-2024 పేజీలు : 6

## రహదారుల నిర్మాణం ద్వారా అన్ని

# రంగాలలో అభివృద్ధి

- అర్హులైన పేద వారందరికి అభయహస్తం సంక్షేమ ఫలాలు

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,ఇంధన శాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్క



బోనకల్,మార్చి 10,ప్రజాజ్యోతి:

మధిర నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రహదారుల నిర్మాణం పూర్తి చేసి, అన్ని రంగాలలో అభివృద్ధి పర్చుడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖా మాత్యులు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం ఉప ముఖ్యమంత్రి మండల కేంద్రంలో పలు గ్రామాల్లో పర్యటించిన భట్టి విక్రమార్క రూ.1613.7 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు జిల్లా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ తో కలిసి శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు.మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో రూ. 20.00 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవనమును ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు.ఆళ్లపాడు నుండి గోవిందాపురం(ఏ ) గ్రామం వరకు రూ. 289.80 లక్షలతో 3.20 కి.మీ మేర నిర్మించనున్న నూతన బి.టి రోడ్డుకు, లక్ష్మీపురం నుండి పాతర్లపాడు వరకు రూ. 277.25 లక్షలతో 3.00 కి.మి. మేర నిర్మించనున్న బి.టి రోడ్డుకు, కలకోట నుండి నారాయణపురం వరకు రూ. 85.00 లక్షలతో 5.00 కి.మి. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు ఉప ముఖ్యమంత్రి శంఖుస్థాపనల చేశారు.

మిగతా 7లో...

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



కల్లూరు మార్చి 10 (ప్రజా జ్యోతి):

ఖమ్మం సిసిఎస్ ఎసిపి,కల్లూరు ఏసిపి విశ్వాసనీయ సమాచారం మేరకు సత్తుపల్లి సిఐ ల ఆదేశాల మేరకు ఎస్సై షాకీర్ అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేశారు. కల్లూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఎస్.కె షాకీర్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్లూరు ఏసిపి ఏ.రఘు మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో తిరువూరు క్రాస్ రోడ్ వద్ద ఖమ్మం నుంచి తిరువూరు వెళ్లే వాహనాలను ఎస్సై షాకీర్ తనిఖీ చేస్తున్న సమయంలో షిఫ్ట్ కారు లోని వ్యక్తులు కారు ఆపకుండా వెళ్లడంతో ఎస్సై షాకీర్ కి అనుమానం వచ్చి కారును వెంబడించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా దొంగలని గుర్తించి వారి వద్ద దొంగిలించిన వెండి బంగారం వస్తువులు ఉన్నట్లు గమనించి అరెస్టు చేశారని వాటి విలువ సుమారు ఏడు లక్షల నలభై వేల ఉన్నట్లు అలాగే మూడు ద్విచక్ర వాహనాలు ఉన్నాయని వీళ్లు గత రెండు నెలలుగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఇందులో కొందరు దొంగలించిన వస్తువులను అమ్మి సొమ్ము చేయుటకు సహకరిస్తున్నట్లు తెలిసిందని వీరిని కోర్టుకు పంపిస్తున్నట్లు తెలియజేశారు. చాకచక్యంగా దొంగల ముఠాను అరెస్టు చేసినందుకు పోలీస్ సిబ్బందిని సిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి టౌన్ సీఐ కిరణ్,కల్లూరు పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ చారి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు,కోర్ట్ కానిస్టేబుల్ మల్లికార్జునరావు, ఎస్.కె జానీ సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపటి ప్రజాదీవెన సభను

# జయప్రదం చేయండి

కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు అశేషంగా తరలిరావాలి

మంత్రి పొంగులేటి పిలుపు

ఖమ్మం ప్రతినిధి మార్చ్ 10 ప్రజా జ్యోతి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల మైదానంలో ఈనెల 11న మధ్యాహ్నం 3గంటలకు జరిగే ప్రజా దీవెన సభను విజయవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలుత భద్రాచలం రాములోరిని దర్శించుకుంటారని, ఆ తర్వాత అక్కడి వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రౌండ్లో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం మణుగూరులో ప్రజాదీవెన సభలో ప్రసంగిస్తారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు గాను ఇప్పటికే నాలుగు గ్యారంటీలను నెరవేర్చామని, తాజాగా ఐదో గ్యారంటీకి సీఎం శ్రీకారం చుడతారని పేర్కొన్నారు. కావున ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రజాదీవెన సభను విజయవంతం చేయాలని కోరారు.

# ఈ సమాజానికి అక్షర బిక్ష పెట్టిన చదువుల తల్లి సావిత్రిబాయిపూలే

## గుడూరు సీతామాలక్ష్మి



**ఖమ్మం కల్చరల్ మార్చి 10 ప్రజాజ్యోతి**

ఖానాపురం హవేలీ సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతి పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో చిప్ప సత్యవతి గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సావిత్రిబాయి పూలే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కోడూరు సీతామాలక్ష్మి గారు హాజరై.. ఈ సమాజానికి అక్షరం బిక్ష పెట్టిన తల్లి సావిత్రిబాయి పూలే గారిని ఆమె లేకపోతే మనకు ఈ అక్షరమే లేదని..అన్నారు కానీ నేడు ఈ దేశాన్ని పాలిస్తున్న అగ్రకులాలు మళ్లీ మనువాదంతో అణగారిన కులాలకు విద్యను దూరం చేస్తున్న విషయం మనకు తెలిసిందే మళ్లీ విద్యను కాపాడుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉన్నదని. బ్రాహ్మణయ్య మనవాదుల పార్టీలను ఓడించి బహుజన రాజ్యం సాధించుకుంటేనే సావిత్రిబాయి పూలే గారికి ఘనమైన నివాళిం అన్నారు.. మరో వక్త లింగన బోయిన లక్ష్మణ్ గారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేను,పూలేను ఈ అగ్రకుల సమాజం వారి త్యాగాన్ని తెలియకుండా జాగ్రత్త పడిందని.. వారు అందరికీ విద్య కోసం పోరాడితే. ఈ దోపిడీ కులాలు ఆవిద్యాను మన నుండి దూరం చేశాయి... అందుకే అక్షరాన్ని బతికించాలంటే మనం రాజులు కావాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో కొమ్మురమా, కే మాధవి, కటకం వెంకటలక్ష్మి, గొడుగు రమాదేవి, తదిరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలోపు మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలి




**ఖమ్మం మార్చి 10 ప్రజాజ్యోతి**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు ను విస్మరించింది విలేకరుల సమావేశంలో మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దేవయ్య పటేల్ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటుపై హామీ ఇవ్వడంతో, మున్నూరుకాపు సామాజిక వర్గం మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ అధిష్టానంవచ్చే పార్లమెంట్ ఎన్నికలోపు,ఈనెల 12న జరిగే రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్ లో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు పై స్పష్టతను ఇవ్వాలని మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు సాధన దిశగా మున్నూరు కాపులను చైతన్య పరిచేందుకు 33 జిల్లాల పర్యటనలో భాగంగా ఆదివారం దేవయ్య ఖమ్మం చేరుకున్నారు. ఈసందర్భంగా అసంఘం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీతో కలిసి కొండా దేవయ్య మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటును విస్మరించిందన్నారు. ఎన్నో పర్యాయాలు ఉద్యమాలు చేసిన, పోస్టుల కార్డు ఉద్యమం చేపట్టినప్పటికి గత పాలకులు కార్పొరేషన్ ఏర్పాటు ను పేడ చెవిన పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 54 శాతం ఉన్న బీసీ లలో 24 శాతంగా ఉండి...సుమారు 60 లక్షల జనాభా కలిగిన మున్నూరుకాపు కుల బంధావులను ఆర్థికంగా,విద్య, రాజకీయంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని దేవయ్య కోరారు.మున్నూరుకాపు సంక్షేమం కోసం కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాకు రెండు ఎకరాల భూమి తో పాటుగా,అభివృద్ధికి 5 వేల కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు.మున్నూరు కాపు పిల్లల విద్యాభివృద్ధి కోసం ప్రతి మండలానికి వసతి గృహం ను ఏర్పాటు చేయాలని తెలిపారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మున్నూరుకాపు లకు సీటు కేటాయింపులో సముచిత స్థానం కల్పించాలని అన్నారు.ఎమ్మెల్సీ కేటగిరీలో నామినేటెడ్ పోస్టులు మున్నూరు కాపులకు ఇవ్వాలని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకి కట్టుబడి,వచ్చే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో స్పష్టతను ఇవ్వకపోతే, లక్షలాది మంది మున్నూరుకాపు కులస్థులతో హైద్రాబాద్ లో సింహగర్జన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు డేవేలప్మెంట్ ఫోరం అధ్యక్షులు ఎద్ద రవి పటేల్,మున్నూరుకాపు రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ బండి సంజీవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కనిశెట్టి విజయ్ కుమార్,జిల్లా కోశాధికారి జాబిసెట్టి శ్రీనివాసరావు,టౌన్ అధ్యక్షులు మదూరి పూర్ణ చందర్ రావు,జిల్లా యూత్ ప్రెసిడెంట్ పారా ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం, మార్చి 10 ప్రజాజ్యోతి**



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారులు పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం రఘునాధపాలెం మండల ఎంపీడీవో కార్యాలయంలో రఘునాధపాలెం మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మండలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య, రోడ్డు పనులను పూర్తి చేయాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలన్నారు. మండలంలో భూముల సర్వేల కోసం రైతులు దరఖాస్తులు చేసుకుంటే సర్వేలు పూర్తి చేయాలన్నారు. జీరో కరెంటు బిల్లు కోసం ఎవరైనా అర్హులు ఉంటే వారికి పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల పనుల ప్రతిపాదనలు ఉంటే వెంటనే జిల్లా కలెక్టర్ కి సమర్పించాలని సూచించారు. గతంలో మండలంలో నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అభివృద్ధి పనుల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి అన్నారు.ఈ సమావేశంలో రఘునాధపాలెం ఎంపిపి గౌరీ, జెడ్పిటిసి ప్రియాంక, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొక్కులు చెల్లించుకున్న టిడిపి నాయకులు

**కారేపల్లి, మార్చి 10, ప్రజా జ్యోతి:**



వైరా నియోజకవర్గ శాసనసభ్యులుగా మాలోత్ రామదాసు నాయక్ గెలుపొందితే కోట మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకుంటామని మొక్కిన సింగరేణి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.సింగరేణి మండల టిడిపి అధ్యక్షులు పోలూరి రామారావు, రైతు సంఘం అధ్యక్షులు దూదిపాళ్ల భాస్కరరావు, మైనార్టీ సంఘం మండల అధ్యక్షులు ఎండి యాకూబ్, కంచి రమేష్, మండల కార్యదర్శి బోడ మంగీలాల్, నాయకులు చిన్ని శ్రీనివాస్ ,తాళ్లూరి సారయ్యల ఆధ్వర్యంలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ టిడిపి పార్టీ నాయకులు చలపతిరావు, ఏన్కూరు మండల ఎంపీపీ వరలక్ష్మి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన స్వర మాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి




**ఖమ్మం కల్చరల్ మార్చి 10 ప్రజా జ్యోతి**

ఖమ్మం నగరం భక్తరామదాసు కళాక్షేత్రం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని స్వర మాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి కార్యక్రమం స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం అధ్యక్షులు ఆదిరాజు పురుషోత్త మరావు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా జి. విద్యాసాగర్ వ్యవహరిస్తారని అన్నారు. స్వర్గీయ పద్మశ్రీ ఘంటసాల మరియు స్వర్గీయ పద్మవిభూషణ్ యస్.పి. బాలసుబ్రహ్మణ్యం ఆలపించిన తెలుగు సినీ గీతాలను శ్రీమతి టి. నిర్మల (తాడేపల్లిగూడెం) , కుమారి నాగార్జున పావని (ఖమ్మం), ఆదిరాజు పురుషోత్తం, ఆకుల గణపతిరాజు, యం.ఇస్మాయిల్, ఎ.పున్నయ్య, ప్రకాష్, యస్.కె. ఇమామ్, కె. సుధాకర్ రావు, ఏం.ఆదినారాయణ ఖమ్మం వారిచే గీతాలు ఆలపించబడ్డాయి.

# నేడు ప్రజాదీవెన సభను జయప్రదం చేయండి

**కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు అశేషంగా తరలిరావాలి**

**కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి**

**కూసుమంచి మార్చి10 ప్రజా జ్యోతి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల మైదానంలో ఈనెల 11న మధ్యాహ్నం 3గంటలకు జరిగే ప్రజా దీవెన సభను విజయవంతం చేయాలని కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలుత భద్రాచలం రాములోరిని దర్శించుకుంటారని, ఆ తర్వాత అక్కడి వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రౌండ్లో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం మణుగూరులో ప్రజాదీవెన సభలో ప్రసంగిస్తారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు గాను ఇప్పటికే నాలుగు గ్యారంటీలను నెరవేర్చామని, తాజాగా ఐదో గ్యారంటీకి సీఎం శ్రీకారం చుడతారని పేర్కొన్నారు. కావున ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రజాదీవెన సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## చిరుమర్రి ఓపెన్ టెన్త్ అధ్యయన కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కో-ఆర్డినేటర్ మద్దినేని



**ముదిగొండ మార్చి 10(ప్రజా జ్యోతి)**
మండలపరిధిలో చిరుమర్రి ఓపెన్ టెన్త్,ఇంటర్మీడియట్ అధ్యయన కేంద్రాన్ని జిల్లా కో-ఆర్డినేటర్ మద్దినేని పాపారావు ఆదివారం సందర్శించారు.ఈసందర్భంగా తరగతి గదుల నిర్వహణ, అభ్యాసకుల హాజరు శాతం పుస్తకాల పంపిణీ,అభ్యాసకుల అసైన్మెంట్ నోట్స్ లు,ఓపెన్ స్కూల్ రికార్డులను ఆయన పరిశీలించారు.తరగతి గదిలో అభ్యాసకులతో ముచ్చటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అభ్యాసకులు 30 రోజులు పిసిపి క్లాసులకు తప్పకుండా హాజరు కావాలన్నారు. ఇంటిదగ్గర పుస్తకాలు చదువుకొని తరగతులకు హాజరై,కౌన్సిలర్లతో తమ సందేహాలను నివృతం చేసుకోవాలన్నారు.ఓపెన్ స్కూల్ లో అభ్యసించిన అభ్యాసకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రభుత్వం అందించే ఓపెన్ స్కూల్ విధానం ద్వారా ఉన్నత చదువులు చదివే అవకాశం,తద్వారా ఉన్నతద్యోగాలు,ఉపాధి కల్పనకు ఉపయోగపడే విధంగా దోహదం చేస్తాయన్నారు.ఓపెన్ స్కూల్ విధానం ద్వారా గతంలో ఎంతోమంది విద్యను అభ్యసించి ఉన్నత ఉద్యోగాలు పొందారని ఆయన చెప్పారు.అభ్యాసకులు ఇంటిదగ్గర ఇష్టపడి,కష్టపడుతూ చదివి ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రం కో-ఆర్డినేటర్ ఎన్వికె ప్రసాద్,అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ ఎస్కె నాజర్,కౌన్సిలర్స్ రమేష్,నవాబ్,కామేశ్వరరావు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**చింతకాని మార్చి 10 ట ప్రజా జ్యోతి )**



మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారాలి ఐదేళ్లలో డ్వాక్రా సంఘాలకు లక్ష కోట్లు నిధులు రాష్ట్రంలో ఇల్లు లేకుండా ఏ ఒక్కరూ మిగలకూడదు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు ప్రజా జ్యోతి. చింతకాని రాష్ట్రంలో ఇల్లు లేకుండా ఏ కుటుంబ ఉండరాదు అనేది ఇందిరమ్మ రాజ్య లక్ష్యం అనే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు ఆదివారం చింతకాని మండలం పొద్దుటూరు గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున మొదటి దశలో ఇవ్వనట్టు తెలిపారు ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందుతున్నారు ఇందిరమ్మ ఇల్లు కోసం గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోనే ప్రజలు చూసే అలసిపోయారని తెలిపారు ఇది చాలా బాధాకరం అన్నారు రాష్ట్రంలోని అర్హులందరు గురించి లబ్ధి చేకూరుస్తామన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు ప్రెస్ మీలేకర్స్ సమావేశంలో అందరూ పాల్గొన్నారు

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం

**చింతకాని. మార్చి 10 (ప్రజాజ్యోతి)**



పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన స్థానిక శాసనసభ్యులు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఏడు కోట్ల వ్యయంతో నిర్మించనున్న పొద్దుటూరు పాతర్లపాడు బీటీ రోడ్డుకు రాఘవపురం నుండి అల్లిపురం వరకు200.00 లక్షతో రాఘవపురం నుండి లచ్చగూడెం వరకు 280.00 లక్షలతో నిర్మించునున్న నూతన బి.టి. రోడ్డు నిర్మాణంకుశంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు నాయకులు. వివిధ హెూదాలో ఉన్న అధికారులు, పాల్గొన్నారు.

# శాంతి నిలయంలో దివ్యాంగులకు అన్నదానం



**బోనకల్, మార్చి 10, ప్రజాజ్యోతి:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన గ్రామీణ వైద్యులు షేక్ తాజుద్దీన్ జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం మండల కేంద్రంలోని శాంతి నిలయంలో దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగ తాజుద్దీన్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా అనాథ దివ్యాంగులకు ఆహారం అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దివ్యాంగులకు ఎంతో ఓపికగా సేవా కార్యక్రమాలు అందిస్తున్న శాంతి నిలయం నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. జీవితంలో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకొని ఎదుటి వారికి సహాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజుద్దీన్ కుటుంబ సభ్యులు షేక్ రజియా, షేక్ సన, షేక్ ఆహిల్, తోట మురళీకృష్ణ,ఈర్ల వెంకటేష్, షేక్ మీరా, శాంతి నిలయం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాన్ని తనిఖీ చేసిన అధికారులు షోకాజ్ నోటీసు




**ప్రజాజ్యోతి, మార్చి 9- ఏన్కూర్ :**
మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామానికి చెందిన రైతులు శనివారం విత్తన దుకాణం ఎదుట ఆందోళన చేసిన సంగతి తెలిసిందే, దీనిపై పత్రికల్లో కథనాలు వచ్చాయి. విత్తనాలు కొనుగోలు చేసి, నాటిన తరువాత, సరిగా ఎదుగుదల లేకుండా పోవడంతో రైతులు ఆందోళన చెంది శనివారం అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఏన్కూరులోని మురళీధర ఏజెన్సీ ని వ్యవసాయ అధికారి నరసింహారావు ఆదివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించిన తర్వాత రైతులకు అసంపూర్తిగా బిల్లులు ఇచ్చినందుకుగాను షోకాజ్ నోటీసు ఇచ్చారు. అనంతరం గార్లఒడ్డు గ్రామంలో దెబ్బతిన్న వరి పొలాలను ఏఓ నరసింహారావు, ఏఈఓ భాగ్యలహరి పరిశీలించారు.

# అన్నదాతలను ఆదుకోవాలి

### గార్ల ఒడ్డు రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



**ప్రజాజ్యోతి, మార్చి 9 - ఏన్కూర్**
ఏన్కూరు మండలంలో నకిలీ విత్తనాలు, ఎరువులు మందులు అమ్ముతూ రైతులను మోసం చేస్తున్న షాప్ ల పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఏన్కూర్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఏన్కూర్ మండలంలో మందుల షాప్ ల యజమానులు ప్రముఖ కంపెనీలకు చెందిన మందులు,విత్తనాలు, ఎరువులు అంటూ నకిలీవి, నిషేధిత బయో కంపెనీ లకు చెందిన మందులు విత్తనాలు ఎరువులు అమ్ముతు రైతులను నిలువు దోపిడి చేస్తూ వారిని అప్పులు పాలుచేస్తూ,ఆత్మహత్యలకు పాల్పడేలా చేస్తూ, అక్రమ వ్యాపారాలు చేస్తున్నారని ఆ షాప్ ల పై చట్టరీత్య చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గార్లఒడ్డు రైతుల ఆందోళన పై సమగ్ర విచారణ జరిపి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు తెప్పల సత్యం,అమరనేని వీరభద్రమ్,సీనియర్ నాయకులు మేడ భూషయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మంతెన కృష్ణ, సీపిఐ గ్రామ కార్యదర్శి మాదినేని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల గ్రామంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు



**కారేపల్లి, మార్చి 10 ప్రజా జ్యోతి:**
సింగరేణి మండలంలో ఆదివాసీల గ్రామమైన పోలంపల్లిలో ఆదివాసీ గిరిజనుల ఆధ్వర్యంలో 30 ఏండ్లుగా శివరాత్రి పండగ రోజు నుంచి మూడు రోజులపాటు జాతర నడుస్తుంది. ఈ గ్రామంలో వేంచేసి ఉన్న వీరభద్ర సమేత భద్రకాళి అమ్మవారు భక్తుల కోరిన కోరికలు తీరుస్తుండటంతో దూరుప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు ఈ ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆదివాసి గిరిజనుడైన మూతి వీరభద్రం పూజారిగా ఆలయంలో నిత్య పూజలు చేస్తుంటారు. గ్రామస్తులు, దాతల సాయంతో ఆలయాన్ని తీర్చిదిద్ది ప్రముఖ ఆలయంగా వెలుగులోకి తీసుకవచ్చారు.

**శివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఉత్సవాలు**
వీరభద్రునికి ప్రీతిపాత్రమైన మహాశివరాత్రి పర్వదినం నుండి ఆలయంలో పూజారి మూతి వీరభద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక ఉత్సవాలను నిర్వహిస్తారు. శివరాత్రి ముందు రోజు నుండి ఉత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. దేవుని కళ్యాణంను ఊరంత కలిసి నిర్వహించి రథ సేవతో ఊరేగింపు నిర్వహిస్తారు. ముఖ్యఘటమైన ఆదివారం కుంకుమ పూజలు, బోనాల సమర్పణ తర్వాత అగ్నిగుండంను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి పూజా కార్యక్రమాలలో భాగస్వాములైనారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూజరి మూతి వీరభద్రం మాట్లాడుతూ అదివాసీ గ్రామమైన పోలంపల్లిలో వీరభద్రస్వామి సమేత భద్రకాళి ఆలయం చిన్నకురవీగా తీర్చిదిద్దబడిరదని తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులు కోరినకోరికలు తీరిన అనంతరం ఆలయానికి వివిధ రూపాల్లో ఆలయ అభివృద్ధికి పాటుపడుతున్నారు . గ్రామస్తులు, దాతల సాయంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీ ద్వారా నిత్య పూజా కార్యక్రమాలు, పర్వదినాల్లో ఉత్సవాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# పేద మహిళకు వైద్య ఖర్చులు మంజూరు చేయించిన తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి మార్చి 10 ప్రజాజ్యోతి.**
పాల్గొన్నారఖమ్మం నగరంలోని స్థానిక 46 వడివిజన్ లో నివాసం ఉంటున్న గవ్వల వీరమ్మ తీవ్ర వెన్నుపూస వ్యాధితో బాధపడుతున్న ఆమె వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు బాణాల లక్ష్మణ్ ను సంప్రదించగా ఆయన వెంటనే స్పదించి సమస్యను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి దృష్టికి తీసుకువెళ్లాగా వెంటనే స్పందించిన మంత్రి గారు వారి కుటుంబ పరిస్థితిని అర్దం చేసుకొని %జవీ=ఖీ% ద్వారా ఆపరేషన్ ఖర్చు 2,50,000 రూపాయలు %ూజ% ద్వారా మంజూరు చేయించారు... మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి నియోజకవర్గంలో ఎక్కడ ఎవరికి ఏ అపద వచ్చిన స్పందించి ఆదుకొనే విధానం పేదల పట్ల చూపించే పట్టు దల వారి పని తీరుకు నిదర్శనం... ఈ సందర్భంగా %ఖ% కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బాదా పడుతున్న మాకు వైద్యం చేయించుకొలేక చావే శరణ్యం అనుకుంటున్న దశలో దేవుడి రూపం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఆదుకున్నారు వారికి ఎల్లప్పుడూ మా కుటుంబం రుణ పడి వుంటుంది.. ఇలాంటి మంత్రి గారు దొరకడం ఈ జిల్లా ప్రజలు అదృష్టంగా భావిస్తున్నాము ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి గారు, డివిజన్ నాయకులు మరాటీ బీరేష్,దయ్యాల నాగేశ్వర రావు,ఏమ్మే రామకృష్ణ, రేగు రవీందర్ పాల్గొన్నారు

## తెలంగాణ మున్నూరు కాపు ఎంప్లాయిస్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఖమ్మం మార్చ్ 10 ప్రజాజ్యోతి**
తెలంగాణ మున్నూరుకాపు ఎంప్లాయీస్ %ు%పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్వర్యంలో స్థానిక %వీడీ% గార్డెన్స్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారుకార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ మేకల భిక్షమయ్య గారి 80 వ జన్మదినోత్సవం సంధర్భంగా వారి శ్రీమతి మేకల జనాభాయి గార్లను ఘనంగా సన్మానించి , మున్నూరు కాపు ఉద్యోగ. మరియు విశ్రాంత ఉద్యోగ మహిళల కు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వివిధ ఆటల పోటీలు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించి విజేతలకు అతిధుల ద్వారా బహుమతులు అందజేసినారుముఖ్య అతిథిగా విచ్చేసిన భీక్షమయ్య గారు మాట్లాడుతూ మన కులసంఘం లో బాధ్యతలు చేపట్టి మున్నూరు కాపు కులాన్ని అభివృద్ధి బాటలో పయనించాలని మహిళలు ఉద్యోగ బాధ్యత ఒకవైపు కుటుంబ బాధ్యతలు మరొక వైపు నిర్వహిస్తారువారికి ఓపిక కృషీ. పట్టుదల ఉంటుంది అన్నారు, జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ సంఘం గౌరవ అధ్యక్షులు మేకల భిక్షమయ్య గారి లాంటివారు మంచికి మారుపేరు. వారి సూచనలు సహాయ సహరాలతో మున్నూరు కాపు ఎంప్లాయీస్ %ు% పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లాలో ముందుకు పోతుందని వారికి మంచి ఆయు యారోగ్యలతో నిండు నూరేళ్ళు ఆయుస్సు ఇవ్వాలని ఆ దేవుడిని ప్రార్ధిస్తున్నాను



అన్నారుజిల్లా ప్రధాన కార్యదర్శి సోమయ్య రిటైర్డ్ %ూ×% ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తమ కుటుంబ సభ్యులతో హాజరు కావటం ఎంతో ఆనందంగా ఉందని. అన్నారు పాల్గొన్న వివిధ డిపార్ట్మెంట్ లలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు ఈ సంఘం చేసిన అంతర్ జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించినందుకు మహిళా దినోత్సవ తమకు ఇంత ఘనంగా సన్మానించి సత్కరించినందుకు జిల్లా కార్యవర్గ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలియచేశారు . ఈకార్యక్రమంలో జిల్ల వర్కింగ్ ప్రెసిడెంట్. రాకం శ్యామ్ బాబు తమ వాక్చాతుర్యం తో అందరినీ ఆకర్షించారు. కార్యవర్గ సభ్యులు శ్రీ అచ్యుత్. శ్రీ వాక చంద్రశేఖర్. నిమ్మల మురళీ. నాగమణి నాగలక్ష్మి. తేజస్వి. మాధవి. పాల్గొన్నారు

# ఘనంగా ఉమెన్స్ డే వేడుకలు



**ఖమ్మం కల్చరల్ మార్చ్ 10 ప్రజాజ్యోతి**
పలువురిని సత్కరించిన సినీనటి సుంకర శహరి, డిప్యూటి మేయర్ ఫాతిమా జోహేరా, కార్పొరేటర్ జాన్ భీ,.సభికులను అలరించిన ఏలూరి మీనా నాట్యం.. వ్యాఖ్యాతలో సరిలేరు మికెవ్వరులా భారతి అనర్గల వ్యాఖ్యానం..వయోవృద్ధులు, %ు% రెస్టారెంట్ అధినేత మాతృమూర్తి సామ్రాజ్యంకు గౌరవ పురస్కారం...వేదికపై జాతీయస్థాయి క్రీడాకారులకు సత్కారం..వరలక్ష్మహ్యాపీ ఉమెన్స్ డే వేడుకల్లో సినీనటి శహరి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్ జాన్ భి, %ూదీ×% అసిస్టెంట్ మేనేజర్ కవిత, సర్పంచ్ వరలక్ష్మి... అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని ఆహా ఏమి రుచి రెస్టారెంట్ ఆధ్వర్యంలో ఉమెన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా ప్రముఖ సినీ నటి (స్కంద ఫేమ్ ) సుంకర శహరి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహేరా, కార్పొరేటర్ జాన్ భి, నాగుల్ మీరా, సర్పంచ్ వరలక్ష్మి, ఖమ్మం %ూదీ×% బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ కవిత, నాట్యకారిణి ఏలూరిమీనా, రెస్టారెంట్ అధినేత మత్రుమూర్తి సామ్రాజ్యం, రెస్టారెంట్ అధినేత సతీమణి నాగమణిలు ప్రసంగించారు.. ఈ యాంత్రిక యుగంలో పురుషులతో పాటు సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, వారన్నారు.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు సముచిత ప్రాధాన్యత గుర్తింపు గౌరవం మరియు తమ గౌరవాన్ని గుర్తుచేస్తూ సత్కరించుకోవడం ఒక ఎ ం డ ం గ ల ా ం టి వాతావరణంవారన్నారు... రెస్టారెంట్ అధినేత మాతృమూర్తి సామ్రాజ్యం మాట్లాడుతూ...తన పిల్లల ఎదుగుదలలోమరియు పిల్లల భవిష్యత్ కోసం పరితపించే మాలాంటి మాతృమూర్తుల శ్రమ అనన్యమని అమే అన్నారు.. మాలాంటి మాతృమూర్తులు తమ పిల్లలు ఉన్నత రంగాల్లో రాణి%శీ%చాలని కోరుకుంటారని అన్నారు. తొలుత కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం సన్మాన గ్రహీతలకు శాలువాలతో జ్ఞాపికలతో ఘన%శీ%గా సత్కరించారు.. ఈకార్యక్రమంలో సన్ రైజ్ పిల్లల హాస్పిటల్ అధినేత కృష్ణ, రెస్టారెంట్ అధినేత తండ్రి పెనుగొండ లక్ష్మీనారాయణ, నలజాల రాజేష్ చౌదరి, జర్నలిస్ట్ ఈశ్వరి, నవాజ్ డ్రైవింగ్ స్కూల్ ఫర్హా, గ్రానైట్ సంస్థల అధినేత ఉదయలక్ష్మి, మ%శీ%జుల, సౌందర్య, లలిత, మేనేజర్ కావ్య , నాజియ, తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగం వృధా కాదు



**చింతకాని.. మార్చి 10 ప్రజా జ్యోతి**
అమరుల త్యాగం వృధా కాదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి తెలిపారు మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో అమరజీవి పంది నారాయణ 36వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పేద ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రాలను కమ్యూనిస్టులు పరిపాలనలో వచ్చిందని ఆయన తెలిపారు నారాయణ భూపారాటం భూమిలేని నిరుపేదలకు భూమిని ఇల్లు వాకిలిని పంచటం జరిగిందన్నారు కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు ఫలితంగా అనేక సంక్షేమ పథకాలు సాధించుకోవడం జరిగిందని ఆయన అన్నారు సాధించుకున్న హక్కులను కేంద్రంలో మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని కార్పొరేట్లకు కొమ్ము కాస్తుందని దేశంలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులు బలపడాలని అదే మనం ఇచ్చే అమరజీవి పంది నారాయణ ఘన నివాళులు అనే ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు ఆ పార్టీ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్ చాట్ల రమేష్ షేక్ చిన్న జాను దమ్మలపాటి శ్రీను మాజీ సర్పంచ్ చాట్ల సురేష్ పంది శేఖర్ పంది నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# బిటి రోడ్లకు డిప్యూటీ సిఎం భట్టి శంకుస్థాపన

**ముదిగొండ మార్చి 10(ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క తన పర్యటనలో భాగంగా మండలపరిధిలో వనంవారికిష్టాపురం గ్రామాన్ని సందర్శించారు. ఈసందర్భంగా రూ 39 లక్షల వ్యయంతో వనంవారికిష్టాపురం నుండి సువర్ణాపురం,ముత్తారం నుండి వల్లాపురం గోకినేపల్లి,చిరుమర్రి వెంకటాపురం లింకు రహదారులకు,బిటి రోడ్డు నిర్మాణం కొరకు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం లాంఛనీయంగా శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలల కాలంలో ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేసే ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. రానున్న కాలంలో ప్రజాపాలన, ప్రజా ప్రభుత్వంగా,ప్రజా సమస్యలను పరిష్కరించే ధ్యేయ%శీ%గా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సోమవారం భద్రాచలంలో జరిగే ప్రజా దీవెన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు కూడా అందజేస్తామన్నారు. ఈనెల 12న హైదరాబాదులో నిర్వహించే సభలో డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించి మహిళల ఆర్థిక అభివృద్ధికి అండగా నిలబడతామని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్,ఆర్డీఓ జి గణేష్,ఆర్ఎన్బిఎస్ఈ శ్యాంప్రసాద్,పంచాయతి రాజ్ శాఖ ఎస్ఈ చంద్రమౌలేశ్వరరావు,ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి,ముత్తారం ఎంపిటిసి సభ్యురాలు దమ్మాలపాటి సరస్వతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెల అజయ్,పణతి పాపారావు,డి మార్చ్లు వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.



## విజయ కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సాయం

**కారేపల్లి, మార్చి 10, ప్రజాజ్యోతి :**



సింగరేణి మండలం అప్పాయి గూడెం పంచాయతీ బిక్య తండా గ్రామంలో తోటమల్ల వెంకన్న భార్య విజయ అనారోగ్యంతో పాటు ఆర్థికంగా బాధ పడుతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరు పేద కుటుంబం గురించి తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ఆదేశానుసారం గ్రామపంచాయతీకి చెందిన సపావట్ నాగులు నేతృత్వంలో వారి అనుచరుడులైన నాగండ్ల జగన్, మాజీ రైతుబంధు మండల కన్వీనర్ గుగులోత్ శ్రీను, వెంకన్న విజయ కుటుంబానికి ఆదివారం రూ 5000 లు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భీముడు నాయక్, ఓం ప్రకాష్, వినోద్ కుమార్, ఎస్ టి సెల్ గోపాల్ నాయక్,గ్రామస్తులు, లక్ష్మన్ నాయక్, రాములు నాయక్, మన్ను,వినోద్, సూక్య, తదితరులు పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన

## పథకంపై అవగాహన సదస్సు

**ఖమ్మం మార్చ్ 10 ప్రజా జ్యోతి**




ఖమ్మం నగరంలో ఆదివారం రిక్కా బజార్ సెంటర్లో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని వినియోగదారులకు తెలియజేయడం జరిగినది . జిల్లా అధికార ప్రతినిధి శ్రీ మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ వన్ కిలోవాటుకి 50 వేల రూపాయలు అయితే 30 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తుంది.వినియోగదారుడు 20,000 కడితే సరిపోతుంది . త్రీ కె.వి తే దాని మార్కెట్ వ్యాల్యూ లక్ష 45000 అయితే 78,000 సబ్సిడీ ప్రభుత్వము చెల్లిస్తుంది . కరెంటు చార్జీలు తడిసి మోపుడు అవుతున్న ఈ తరుణంలో మోడీ జీ సూర్యా ఘర్ యోజన బాగా ఉపకరిస్తుందని కరెంటు చార్జీలు విపరీతంగా పెంచుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వాలకి వినియోగదారుల వద్ద ఎటువంటి సేవాభావం లేదని పేదలను దోచుకోవడమే ఈ రాష్ట్ర ప్రభుత్వం విధానమని ప్రధానమంత్రి మోడీ పేదల మనిషిని పేదవాడు కష్టాలు తెలిసిన మహనీయుడని పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు పేదల పాలిట పెన్నిధిగా నిలిచాడని మరొక్కసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ గాని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలపడం జరిగినది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పోస్టల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ వెంకట శ్రీరామచంద్రమూర్తి , సిబ్బంది వినియోగాలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రధానమంత్రి సూర్యా ఘర్ యోజన కింద రిజిస్టర్ కావడం జరిగినది.

## గురుకుల ఉపాధ్యాయుల సమస్యపై ఉపముఖ్యమంత్రి భట్టికి వినతి

**బోనకల్,మార్చి10,ప్రజాజ్యోతి:**



గురుకుల ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ బీసీ వెల్ఫేర్ విభాగం ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి, ఆర్థిక,ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకి బీసీ వెల్ఫేర్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి లివింగ్ స్టన్ ఆదివారం కలకోటలో వినతిపత్రం అందింజేశారు.లైబ్రెరియన్స్ ఆర్ట్ ,క్రాఫ్ట్, మ్యూజిక్, స్టాఫ్ నర్స్ ప్రమోషన్స్,బీసీ గురుకుల వివిధ సమస్యలు స్కూల్ టైమింగ్స్ డిప్యూటీ వార్డెన్,కేర్ టేకర్స్,హెల్త్ కార్డ్ టీఎస్ యుటిఎఫ్ బీసీ గురుకుల విభాగం తరఫున ప్రాతినిధ్యం చేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క రెండు మూడు రోజుల్లో దీనికి సంబంధించి అధికారులతో మాట్లాడతానని హామీ ఇవ్వడం జరిగిందని టియస్ యుటిఎఫ్ బీసీ గురుకుల విభాగం ప్రధాన కార్యదర్శి లివింగ్ స్టన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఊటవాగు గ్రామానికి మౌలిక సౌకర్యాలు కల్పించాలి

### వలసదారుల పేరుతో చిన్నచూపు

**కారేపల్లి, మార్చి 10 ప్రజాజ్యోతి:**



సింగరేణి మండలం ఎర్రబోడు సమీపంలోని ఊటవాగు ప్రాంతంలో గల ఆదివాసిగూడెంకు మౌళిక సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఊటవాగు ప్రాంత ఆదివాసి గూడెంను వ్యకాస బృందం సందర్శించింది. వలస అదివాసిల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ అడవే ఆధారంగా జీవిస్తున్న ఆదివాసీల గూడెం కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారన్నారు. ఊటవాగు ప్రాంత వలస అదివాసీలకు ఓటు హక్కు, ఓటర్ కార్డులున్నాయన్నారు. ఎన్నో ఎండ్లుగా పోడు సాగుచేసుకుంటు న్నారని వారికి అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కులు కల్పించటంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. గ్రామసభలలో హక్కుల కోసం దరఖాస్తు చేసుకున్నారని వారి భూములను సర్వే చేసినా హక్కులు మాత్రం కల్పించక పోవటం విచారకరమన్నారు. వలస వచ్చినవారికి జీవించే హక్కు ఉండదా అని ప్రశ్నించారు. వలసదారుల పేరుతో అధివాసీలను చిన్నచూపు చేస్తే సహించేది లేదన్నారు. ఆదివాసిగూడెంలో ఇంటి నెంబర్లు ఇవ్వాలని, విద్య వైద్య సదుపాయాల కల్పనకు ప్రభుత్వం వెంటనే నడుంబిగించాలని కోరారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు, వైద్య సేవలు అందుబాటులోకి తేవాలన్నారు. ఎర్రబోడు నుండి అదివాసీగూడెంకు రహదారి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పధకాలు వలస అదివాసీలకు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గిరిజనుల సమస్యలపై పోరాడుతానని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో వ్యకాస నాయకులు పండగ కొండయ్య, చల్లా మల్లమ్మ, కపటి అరుణ, జాటోత్ హరికిషన్, కల్తి అరుణకుమారి, మడకం సోమయ్య, ముఖేష్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

### మధుర నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

# ప్రారంభోత్సవాలు చేసిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క.

**ఖమ్మం ప్రతినిధి మార్చి 10 ప్రజాజ్యోతి**



మధిర నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రహదారుల నిర్మాణం పూర్తి చేసి, అన్ని రంగాలలో అభివృద్ధి పర్చడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖా మాత్యులు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం ఉప ముఖ్యమంత్రి చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాల్లో పర్యటించి, రూ.4318.70 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్తో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు నుండి పాతర్లపాడు వరకు రూ. 700.00 లక్షలతో 5.30 కి.మీ మేర నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు, రాఘవాపురం నుండి అల్లీపురం వరకు రూ. 200 లక్షలతో 1.70 కి.మీ. రోడ్డు విస్తరణ పనులకు, రాఘవాపురం నుండి లచ్చగూడెం వరకు రూ. 280.00 లక్షలతో 3.00 కి.మీ. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డుకు, రాఘవాపురం నుండి లచ్చగూడెం వరకు రూ. 320.00 లక్షలతో 2.50 కి.మీ. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు శంకుస్థాపన, బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో రూ. 20.00 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయితీ భవనమును ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆళ్లపాడు నుండి గోవిందాపురం వరకు రూ. 289.80 లక్షలతో 3.20 కి.మీ. మేర నిర్మించనున్న నూతన బి.టి. రోడ్డుకు, లక్ష్మీపురం నుండి పాతర్లపాడు వరకు రూ. 277.25 లక్షలతో 3.00 కి.మి. మేర నిర్మించనున్న బి.టి రోడ్డుకు, కలకోట నుండి నారాయణపురం వరకు రూ. 85.00 లక్షలతో 5.00 కి.మి. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు ఉప ముఖ్యమంత్రి శంఖుస్థాపనల చేశారు. రూ. 422.15 లక్షలతో గోవిందాపురం నుండి మోటమర్రి వరకు 4.60 కి.మి. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు, రూ. 539.50 లక్షలతో ఆళ్లపాడు నుండి నారాయణపురం 5.00 కి.మి. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు, అనంతరం ముదిగొండ మండలం వనంవారి క్రిష్ణాపురం గ్రామంకు చేరుకొని గోకెనపల్లి వెంకటాపురం చిరుమర్రి వనంవారి క్రిష్ణాపురం జగన్నాదపురం ఆర్.అండ్.బి. రోడ్డు విస్తరణ పనులకు ఆయన శంఖుస్థాపనలు చేశారు. రూ. 4318.70 లక్షల వ్యయంతో 44.10 కి.మీ. మేర నిర్మించనున్న బి.టి. రోడ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మధిర నియోజకవర్గం అన్ని మారుమూల ప్రాంతాలకు రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసి రవాణా వ్యవస్థను మెరుగుపర్చడం జరగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లడం జరుగుతుందని, అర్హులైన పేద వారందరికి అభయహస్తం సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. అనంతరం చింతకాని మండలంలో పాత్రికేయుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రిఏ. రేవంత్‌రెడ్డి భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని సహచర మంత్రివర్యులతో కలిసి లాంఛనంగా ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు. నియోజవర్గానికి 3500 ఇండ్ల చొప్పున ప్రతి నియోజకవర్గానికి ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మార్చి 12వ తేదీన మరో బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభయహస్తం, సంక్షేమ పథకాలపై పాత్రికేయుల సమావేశంలో వివరించారు.ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్యాంప్రసాద్, పంచాయితీరాజ్ ఎస్.ఈ. చంద్రమౌళీశ్వరరావు, ఖమ్మం ఆర్.డి.ఓ. జి.గణేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### నేతాజీ యూత్ ఆధ్వర్యంలో

## ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలు

**చింతకాని మార్చి 10 ప్రజా జ్యోతి :** చింతకాని మండలం నేరేడ గ్రామంలో నేతాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీల ఫైనల్ మ్యాచ్ ను టాస్ వేసి ప్రారంభించిన డీప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క గారు కూమారుడు మల్లు సూర్య



విక్రమాదిత్య గారు అనంతరం మ్యాచ్ తిలకించి ఆటగాళ్ళను ఉత్సాహపరిచారు వారితో పాటు వివిధ హొదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఉద్యోగులకు లేని పెన్షన్ రాజకీయ నేతలకు ఎందుకు?

**హైదరాబాద్:** రాజకీయ నాయకులు తమ చేతిలో పనిగనక..చట్ట సభల్లో జీతాలు, భత్యాలు పెంచుకోవడం..పెన్షన్లు పెంచుకోవడం చేస్తున్నారు. తమకు ఎదురు లేదన్నట్లుగా విపరీతంగా ఖజానా సొమ్ములను నొక్కేస్తున్నారు. ప్రజలు చెమటోడ్చి చెల్లించిన పన్నులను తమ అవసరాలకు వాడుకుంటున్నారు. ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లలో ఊరేగుతున్నారు. ఎందుకిలా అని అడిగేవారు లేరు. నిలదీసేవారు లేరు. నిలదీసే వాటికి సమాధానం రాదు. సమాధానం చెప్పరు. ఈ విషయాన్ని రానున్న ఎన్నికల్లో ఓ నినాదంగా చేయాలి. రాజకీయ నేతలను నిలదీయాలి. మన డబ్బులతో వారికి ఎందుకు పెనషన్లు అని అడగాలి. కాయకష్టం చేస్తున్న కష్టజీవులకు కానీ, అన్నార్తులకు కానీ శాశ్వత ఉద్యోగ ఉపాధి చూపే అవకాశం ఎలాగూ లేదు. కార్మికులు కండలు కరిగించి...చేతకాని వయసులు బతుకీడ్చలేక పోతున్నారు. వారికి కార్మిక శాఖ ద్వారా గౌరవప్రదంగా వేతనం లేదా పెనషన్ అందించే బృహత్తర కార్యక్రమం ఏదీ మనదేశంలో అమల్లో లేదు. కానీ రాజకీయ నేతలకు పెన్షన్లు, ఉచిత రైలు, విమాన ప్రయాణాలు కల్పిస్తున్నారు. దేశంలో వాజ్‌పేయ్ హయాంలో తొలగించిన ఉద్యోగుల పెన్షన్ వల్ల కోట్లాదిమంది పదవీవిరమణ అనంతరం నానా యాతన పడుతున్నారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సిపిఎస్ అమలు చేస్తున్నారు. ఇందులో ప్రభుత్వ బాధ్యత అంటూ ఏదీ లేదు. వారిని ఎలా గట్టెక్కించాలన్న దానిపై చర్చించరు. ఎపిలో ఇప్పుడు ప్రభుత్వం సిపిఎస్ స్థానంలో తీసుకుని వచ్చిన గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ ఏ మేరకు లాభమో చర్చలు జరగాల్సి ఉంది. ఎందుకంటే దీనిపై అంతగా సానుకూలత వ్యక్తం కాలేదు. జిపిఎస్ అమలు చేయాలన్న రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులను తీవ్ర నిరాశకు గురిచేసింది. అలాగే 2014 జూన్ 2 నాటికి ఐదేళ్లు సర్వీసు పూర్తయిన కాంట్రాక్టు ఉద్యోగులను మాత్రమే క్రమబద్ధీకరించాలని నిర్ణయించడంతో ఇప్పుడు పని చేస్తున్న వేలాదిమంది కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని 2019 ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లు గడిచాక ఇలా ప్రకటించడం జగన్ విశ్వసనీయతను దెబ్బతీసింది. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ విషయంలోనూ అదే పరిస్థితి. మాట తప్పం.. మడమ తిప్పం.. అన్న ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించడం వల్ల ఉద్యోగుల్లో నమ్మకం పోయింది. ఎన్నికల హామీల మేరకు ఒపిఎస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజేషన్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని వర్తింపజేస్తేనే ఈ సర్కారు మాట నిలబెట్టుకున్నట్టు అవుతుంది. 'పెన్షన్ భిక్షగా కాకుండా ఉద్యోగి హక్కు అన్న విషయం మరువరాదు. ఎందుకంటే పెనషన్ పొందుతున్న రాజకీయనాయకులు ఎలాంటి ఉద్యోగాలు చేయలేదు. వారు ఎలాంటి పరీక్షలు పాసయి రాలేదు. అలాంటి వారికి పెన్షన్ ఉండగా... ఉద్యోగులకు లేకపోవడం అన్నది కేవలం రాజకీయ కక్షపూరిత నిర్ణయంగా చూడాలి. అయితే ఉద్యోగ విరమణ చేసేనాటికి పొందే మూలవేతనంలో 50 శాతం మొత్తాన్ని ఉద్యోగికి పెన్షన్‌గా చెల్లించేలా జిపిఎస్‌ను రూపొందించామనీ, ఇది దేశానికే ఆదర్శం అవుతుందని ప్రభుత్వ పెద్దలంటున్నారు. సిపిఎస్ లో మాదిరిగానే జిపిఎస్‌లో కూడా ఉద్యోగి జీతం నుండి పది శాతాన్ని రికవర్ చేస్తామంటున్నారు.

## రహదారుల నిర్మాణం ద్వారా అన్ని

# రంగాలలో అభివృద్ధి

- అర్హులైన పేద వారందరికి అభయహస్తం సంక్షేమ ఫలాలు
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,ఇంధన శాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్క



**బోనకల్,మార్చి 10,ప్రజాజ్యోతి:** మధిర నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రహదారుల నిర్మాణం పూర్తి చేసి, అన్ని రంగాలలో అభివృద్ధి పర్చడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖా మాత్యులు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం ఉప ముఖ్యమంత్రి మండల కేంద్రంలో పలు గ్రామాల్లో పర్యటించిన భట్టి విక్రమార్క రూ.1613.7 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు జిల్లా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ తో కలిసి శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు.మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో రూ. 20.00 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవనమును ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు.ఆళ్లపాడు నుండి గోవిందాపురం(ఏ ) గ్రామం వరకు రూ. 289.80 లక్షలతో 3.20 కి.మీ మేర నిర్మించనున్న నూతన బి.టి రోడ్డుకు, లక్ష్మీపురం నుండి పాతర్లపాడు వరకు రూ. 277.25 లక్షలతో 3.00 కి.మి. మేర నిర్మించనున్న బి.టి రోడ్డుకు, కలకోట నుండి నారాయణపురం వరకు రూ. 85.00 లక్షలతో 5.00 కి.మి. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు ఉప ముఖ్యమంత్రి శంఖుస్థాపనల చేశారు. రూ. 422.15 లక్షలతో గోవిందాపురం నుండి మోటమర్రి వరకు 4.60 కి.మి. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు, రూ. 539.50 లక్షలతో ఆళ్లపాడు నుండి నారాయణపురం 5.00 కి.మి. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గం అన్ని మారుమూల ప్రాంతాలకు రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసి రవాణా వ్యవస్థను మెరుగుపర్చడం జరగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లడం జరుగుతుందని,అర్హులైన పేద వారందరికి అభయహస్తం సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు.అనంతరం చింతకాని మండలం ప్రొద్దుటూరు లో పాత్రికేయుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని సహాచర మంత్రిలతో కలిసి లాంఛనంగా ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు. నియోజవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున ప్రతి నియోజకవర్గానికి ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున మంజూరు చేయడం జరుగుతుందన్నారు.మార్చి 12వ తేదీన మరో బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభయహస్తం, సంక్షేమ పథకాలపై పాత్రికేయుల సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్యాంప్రసాద్, పంచాయితీరాజ్ ఎస్.ఈ. చంద్రమౌళీశ్వరరావు, ఖమ్మం ఆర్‌డిఓ. జి.గణేష్, తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో లకావత్ రాజు,ఆర్ఐ లక్ష్మణ్,ఎంపీఓ శాస్త్రీ, విద్యుత్ ఏఈ ఉమామహేశ్వరరావు,ఎస్ఐ మధుబాబు,వివిధ శాఖల అధికారులు,పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, మల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు,చేబ్రోలు వెంకటేశ్వర్లు,ఎంపీటీసీలు చంద్ర శ్రీ లక్ష్మీ కిరణ్,పార శ్రీదేవి వెంకట మోహన్ రావు,మాజీ సర్పంచులు బాగం శ్రీనివాసరావు,నన్నక లక్ష్మీ నాగేశ్వరరావు,కందుల పాపారావు,భాగం నాగేశ్వరరావు మర్రి రామరావు,బుంగ రాములు,ఘట్టం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణా చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

**తిరుమలాయపాలెం, మార్చి 10, ప్రజా జ్యోతి :** అర్ధరాత్రి వేళ డీసీయం వాహనంలో అక్రమంగా తరలించేందుకు లోడ్ చేస్తున్న 108 బస్తాలు 68 క్వింటాల రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ సిబ్బంది, తిరుమలాయపాలెం పోలీసులతో కలిసి దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన మడికంటి రామయ్య అనే వ్యక్తి, చట్ట వ్యతిరేక కార్యకలపమైన పీడీఎస్ రేషన్ బియ్యం వ్యాపారం సాగిస్తున్నాడు. చుట్టుపక్కల గ్రామాలు, తండాల్లో ప్రజల వద్ద అక్రమంగా కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని, మండలంలో ఎర్రగడ్డ శివారు గోపాలపురం గ్రామంలో ఓ ఇంట్లో డంపింగ్ చేశాడు. అట్టి



బియ్యాన్ని ఖమ్మం నగరానికి చెందిన ఆత్మకూరు జగదీశ్ అనే వ్యక్తికి ఎగుమతి చేసే ఒప్పందంతో, ఆదివారం అర్ధరాత్రి 168 బస్తాల రేషన్ బియ్యాన్ని, డీసీయం వ్యాన్ లో లోడ్ చేస్తున్నారని టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు సిబ్బంది తిరుమలాయపాలెం పోలీసులతో కలిసి అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పట్టుబడిన రేషన్ బియ్యం సుమారు 68 క్వి%శీ%టాల వరకు ఉంటుందని అన్నారు.అనంతరం తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ కు అట్టి వాహనాన్ని తరలించి, మడికంటి రామయ్య ఆత్మకూరు జగదీష్, వాహన డ్రైవర్ షకిల్ పై కేసు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.